అంగన్‌వాడీల్లో పౌష్టికాహారం సద్వినియోగం చేసుకోవాలి

గుడిపల్లి : అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లల బరువు పరిశీలిస్తున్న సీడీపీఓ ఉదయ, సూపర్‌వైజర్లు

గుడిపల్లి, జూన్ 6: అండన్‌వాడీల ద్వారా అందచేసే పౌష్టికాహారాన్ని గర్భిణులు, పిల్లల తల్లులు సద్వినియోగం చేసుకోవాలని సీడీపీఓ ఉదయ సూచించారు. మండల కేంద్రంలోని అంగన్‌వాడీ – 1, 2తోపాటు సింగరాజుపల్లి, కేశంనేనిపల్లి, పొతిరెడ్డిపల్లిలోని పాఠశాలలను గురువారం ఆమె సూపర్‌వైజర్స్‌తో కలిసి తనిఖీ చేశారు. దీనిలో భాగంగా పిల్లల బరువు, ఎత్తులను తీయడం తోపాటు పిల్లల పెరుగుదలను పరిశీలించారు. వారి వెంట అంగన్‌వాడీ సూపర్ వైజర్స్ మంజుల, సువర్ణ, ప్రమీల, అంగన్‌వాడీ టీచర్స్ జయంతి, అలివేలు, సూజత లక్ష్మీ ఉన్నారు.

ఆశ కార్యకర్తలను ఇబ్బందులు పెడితే ఆందోళనలు :సీఐటీయూ

దామరచర్ల : పీహెచ్‌సీ సమావేశంలో మాట్లాడుతున్న దయానంద్

దామరచర్ల, జూన్ 6: ప్రభుత్వం ఆశ కార్యకర్తలను లేనిపోని నిబంధనలు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తే ఆందోళనలు చేపడుతామని సీఐటీయూ మండల కార్యదర్శి బైరం దయానంద్ అన్నారు. ఆశ డే సందర్భంగా మండల కేంద్రంలోని ఆరోగ్య కేంద్రంలో గురువారం ఉమ్మడి దామరచర్ల మండలంలోని ఆశ కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆశావర్కర్లకు నష్టం కలిగించే పరీక్షలు పెట్టే నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలన్నారు. ఆశ కార్యకర్తల సమస్యలపై ఈనెల 13న కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరి, కళావతి, జానకమ్మ, జయమ్మ, శారద, ఇందిరమ్మ, శ్రీదేవి, ఉమా పాల్గొన్నారు.

విజేతలకు సర్టిఫికెట్లు ప్రదానం

నకిరేకల్ : కరాటే పోటీల విజేతలను అభినందిస్తున్న కందాల ప్రమీల, తదితరులు

నకిరేకల్, జూన్ 6 : జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా ఆధ్వర్యంలో నకిరేకల్ జెడ్పీ హెచ్ఎస్ స్కూల్ గ్రౌండ్‌లో గురువారం పలువురు విద్యార్థులకు కరాటే బెల్ట్ పోటీలను రాష్ట్ర చీఫ్ ఎగ్జామినర్ రాపోలు సుదర్శన్ మాస్టర్ నిర్వహించారు. ఈ పోటీల్లో ఎన్ఆర్ విజ్ఞాన కేంద్రం కరాటే డోజో విద్యార్థులు బెల్టులు, సర్టిఫికెట్లు సాధించినట్లు జేకేఏఐ జిల్లా జనరల్ సెక్రటరీ అంతటి సోములు తెలిపారు. ఇందులో చరణ్, జశ్వంత్, నిక్షిత, కృతిక, బిందు, అభిలు బ్లాక్ బెల్ట్‌లు సాధించిన విద్యార్థులకు సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల, కృష్ణారెడ్డి, ప్రకాశ్‌రావులు బెల్టులు, సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మిర్యాలగూడటౌన్,జూన్ 6 : కోదాడ–జడ్చర్ల జాతీయ రహదారి విస్తరణ పనుల్లో భాగంగా పట్టణంలో శుక్రవారం ఉదయం 7 నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మిర్యాలగూడ టౌన్–2 సెక్షన్ ఏఈ వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్–2 పరిధిలోని ఎఫ్‌సీఐ, ప్రకాశ్‌నగర్,బాపూజీ నగర్ ప్రాంతాల్లో సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ఆయా ప్రాంతాల విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

చంద్ర రాజేశ్వర్‌రావుకు నివాళి

చంద్ర రాజేశ్వర్‌రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నెల్లికంటి సత్యం

రామగిరి, జూన్ 6: నిరుపేదలకు భూమి దక్కాలని దేశ వ్యాప్తంగా భూపోరాలకు శ్రీకారం చుట్టిన చంద్ర రాజేశ్వర్‌రావు జయంతిని నల్లగొండలోని సీపీఐ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం మాట్లాడుతూ భూ పోరాట యోధుడు చంద్ర రాజేశ్వర్‌రావు ఆశయాలను కొనసాగిద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు పబ్బు వీరస్వామి, విశ్వనాథుల లెనిన్, ముత్యాలు, సుజాత, మదర్, యూసుఫ్ పాల్గొన్నారు.

రెండు కార్లు ఢీ.. ఇద్దరికి గాయాలు

ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై ఢీ కొన్న రెండు కార్లు

మిర్యాలగూడ, జూన్ 6: ఎదురెదురుగా రెండు కార్లు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఈ ఘటన పట్టణంలోని అద్దంకి –నార్కట్‌పల్లి ప్రధాన రహదారిపైగల ఫ్లైఓవర్ బ్రిడ్జిపై గురువారం జరిగింది. వన్ టౌన్ ఎస్ఐ శ్రీనివాస్‌నాయక్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ పోట్ల రామారావు తన సోదరుడు ప్రసాద్‌తో కలిసి కారులో గురజాలకు వెళ్తున్నాడు. మిర్యాలగూడ మండలం ముల్కలకాల్వ గ్రామానికి చెందిన పొదిల వేణు మరో కారులో హైదరాబాద్ వైపునకు వెళ్తున్నాడు. ఇరువురు పట్టణంలోని ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దకు రాగానే పొదిల వేణు కారు అదుపుతప్పి డివైడర్ దాటి ఎదురుగా వస్తున్న పోట్ల రామారావు కారును ఢీకొట్టింది. దీంతో కారులో ఉన్న రామారావు, ప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం స్థానిక ఏరియా ఆసుపత్రికి తరలించగా మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌కు తరలించారు. ప్రమాదానికి కారణమైన వేణుకు స్వల్ప గాయాలయ్యాయి. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పగిలిన పైపులైన్.. నిలిచిన నీటి సరఫరా

పీఏపల్లిలో పగిలిన నీటి ట్యాంకు పైపు

పెద్దఅడిశర్లపల్లి, జూన్ 6 : మండల కేంద్రంలో ఎస్సీకాలనీ సమీపంలోని ఓహెచ్ఆర్ ట్యాంకుకు నీరు అందించే పైపు పగిలిపోవడంతో నీటి సరఫరా నిలిచిపోయింది. మూడ్రోజులుగా రెండు కాలనీలో చుక్కనీరు చేరకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇటు పంచాయతీ అధికారులు అటు ట్యాంకు నీటి చేర్చే భాధ్యత మిషన్ భగీరథ గ్రిడ్ అధికారుల సమన్వయం లోపంతో మరమ్మతులు జాప్యం జరుగుతున్నాయని గ్రామస్తులు పెర్కొంటున్నారు.కనీసం ప్రత్యామ్నాయ ఏర్పాటు కూడా చేయడం లేదని స్థానికులు వాపోతున్నారు. భగీరథ అధికారులు మాత్రం పగిలిన పైపుల మరమ్మతులకు ప్రయత్నిస్తున్నామని తెలుపుతున్నారు.

ఐదేండ్ల లోపు చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలి

- డీఈఓ భిక్షపతి
- జిల్లా వ్యాప్తంగా బడి బాట ప్రారంభం

మాడ్గులపల్లి: కుక్కడంలోని ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులకు సూచనలు చేస్తున్న డీఈఓ భిక్షపతి

మాడ్గులపల్లి, జూన్ 6 : ఐదేండ్ల లోపు చిన్నారులను పాఠశాలల్లో చేర్పించాలని డీఈఓ బొల్లారం భిక్షపతి ఆదేశించారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా మండలంలోని కుక్కడంలోని ప్రాథమికోన్నత పాఠశాల, హరిజనవాడలోని ప్రాథమిక పాఠశాలలను గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సహకారంతో ఉపాధ్యాయులు ప్రతి రోజు ఉదయం 7 నుంచి 11గంటలలోపు గృహాలకు వెళ్లి పాఠశాలలకు విద్యార్థులను చేర్పించేలా కృషి చేయాలన్నారు. అనంతరం విద్యుత్, మరుగుదొడ్ల మరమ్మతులు, తాగునీటి సౌకర్యం వంటి పనులను పరిశీలించి వేగంగా పూర్తి చేయాలన్నారు. జూన్ 12న పాఠశాలల పునః ప్రారంభం రోజు పండుగ వాతావరణంలో తోరణాలను కట్టించి ఏఏపీసీ ఛైర్మన్, తల్లుల కమిటీ, గ్రామ పెద్దలను ఆహ్వానించి వారి సమక్షంలో ఉచిత పాఠ్య పుస్తకాలను, ఏక రూప దుస్తులను, నోట్ పుస్తకాలను విద్యార్థులకు అందించాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ తిరుమలస్వామి, ఎంపీఓ సంగీత, ఎంఈఓ బాలాజీనాయక్, కార్యదర్శి షకీరాబేగం,హెచ్ఎం నన్నూరి వెంకట్‌రెడ్డి, నదిరా తబస్సుమ్, కేజీబీవీ ప్రత్యేకాధికారి వసంతకుమారి పాల్గొన్నారు.

❖ వేములపల్లి : అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ద్వారా చేపట్టిన పాఠశాలల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలని డీఈఓ బొల్లారం భిక్షపతి ఆదేశించారు. మండల కేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో మరమ్మతులు చేపడుతున్న మరుగుదొడ్లను, నీటి సంప్ పనులను, విద్యుత్ పనులను ఆయన పరిశీలించి త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆయన వెంట ఎంఈఓ బాలాజీనాయక్, ప్రధానోపాధ్యాయులు బూరుగు రమేశ్, వెంకట్‌రెడ్డి, కాంట్రాక్టర్ ప్రసాద్ పాల్గొన్నారు.

❖ మిర్యాలగూడ : పట్టణంలోని బకల్‌వాడి ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు కరుణాకర్‌రెడ్డి అధ్యక్షతన పాఠశాలలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్ఎం మాట్లాడుతూ నేటి నుంచి పట్టణ, పరిసర ప్రాంతాల్లో ఆరు బృందాలుగా ఉపాధ్యాయులు ఇంటింటి ప్రచారంలో పాల్గొనన్నట్లు తెలిపారు. ప్రజలు తమ పిల్లలను బకల్‌వాడి పాఠశాలలో చేర్పించడం వల్ల మెరుగైన విద్య అందుతుందన్నారు. సమావేశంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు టి.అంజమ్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

❖ అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఎండీ.అబ్బాస్‌అలీ ఉపాధ్యాయులతో కలిసి ఇంటింటికీ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న మెరుగైన విద్యను, సౌకర్యాలను వివరించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బైరం విజయలక్ష్మి, ఉపాధ్యాయులు సోమలింగం, అంకిరెడ్డి, శ్రీను, సురేశ్‌కుమార్, సహదేవ్ పాల్గొన్నారు.

❖ చందంపేట: మండలంలోని చందంపేట, ముడుదండ్ల, పోల్యనాయక్‌తండా, పోలేపల్లి, అచ్చంపేటపట్టితో పలు ప్రభుత్వ పాఠశాలల్లో బడిబాటనిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈఓ సామ్యనాయక్ మాట్లాడుతూ బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని కోరారు. అంతకుముందు మండల కేంద్రంలో బడిబాటపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు చంద్రశేఖర్, జగన్, లోక్యనాయక్, హూన్యానాయక్, ధర్మానాయక్, చౌదరి, బాలు పాల్గొన్నారు.

❖ మునుగోడు : మండలంలోని గ్రామాల్లో ఉపాధ్యాయులు ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే పిల్లలను చేర్పించాలని కోరుతూ కరపత్రాలు పంచి విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

❖ తిరుమలగిరి(సాగర్) : నాట్కో ట్రస్ట్ ఆధ్వర్యంలో బడిబాట నిర్వహించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ సిబ్బంది మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మంచి విద్యను అందిస్తున్నారని, అవగాహన కల్పించారు. నాట్కో ట్రస్ట్ సిబ్బంది, గ్రామస్తులు విద్యార్థులు పాల్గొన్నారు.

❖ కొండమల్లేపల్లి విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేరాలా అవగాహన కల్పించాలని హెచ్ఎం చెరుపల్లి శ్రీనివాసులు అన్నారు. మండలకేంద్రంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పాఠశాలలో ఆయన మాట్లాడారు. బడీడు పిల్లలను , డ్రాప్‌వుట్ అయిన పిల్లలను గుర్తించి పాఠశాలలో చేరే విధంగా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొర్ర లోక్యానాయక్, శ్రీనయ్య, జగదీష్, వెంకటేశ్వర్లు, ఎబినైజర్, అలీ, అక్కిరెడ్డి, నల్లా నర్సింహ, దేవకుమార్, సూర్య, కళమ్మ, సైదానాయక్, లింగారెడ్డి, సీతారాంనాయక్, సంపత్‌కుమార్, లక్ష్మయ్య, నాగరాజు, నీరజ, ఉమమహేశ్వరి, నాగేంద్రమ్మ, మంజుల పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేయాలి : ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నార్కట్‌పల్లి : బడిబాటలో పాల్గొన్న ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

చిట్యాల/ నార్కట్‌పల్లి, జూన్ 6 : ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరూ కృషి చేయాలని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు. చిట్యాల మండలం గుండ్రాంపల్లి, నార్కట్‌పల్లిలో గురువారం నిర్వహించిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు కలిగిస్తున్న వసతులపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. గుండ్రాంపల్లిలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు దుబ్బ పద్మ కుమారస్వామి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ బుస్సు అంజమ్మ, ప్రధానోపాధ్యాయులు అంజిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ : బకల్‌వాడీ స్కూల్‌లో బడిబాటలో పాల్గొన్న హెచ్ఎం కరుణాకర్‌రెడ్డి ,ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీలు

అడవిదేవులపల్లిలో బడిబాట ర్యాలీలో పాల్గొన్న ఉపాధ్యాయులు

కొండమల్లేపల్లిలో మాట్లాడుతున్న ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్

చందంపేటలో బడిబాట ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

మునుగోడు: లక్ష్మీదేవిగూడెంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

చింతలపాలెంలో ర్యాలీ నిర్వహిస్తున్న నాట్కో ట్రస్ట్ సిబ్బంది

నీట్ ఫలితాలల్లో గౌతమి విద్యార్థుల హవా

అభిల్ వర్మ

అక్షిత

రామగిరి, జూన్ 6: జాతీయ స్థాయి నీట్ ఫలితాల్లో నల్లగొండలోని గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల నిర్వాహకులు గురువారం ఒక ప్రకటనలో వెల్లడించారు. కళాశాలకు చెందిన వి.అభిల్ వర్మ 658, కె.అక్షిత 551, నిషాత్ ఫాతీమా 506, అబ్దుల్ రెహమాన్ 511, ఫైజా అఫీషీన్, ఎ.పూజిత 501, సౌజన్య 496, ఫహద్ 475, లక్ష్మీ సుధ 467, డి.మౌనిక 462, ఎం.నవ్య 456, యాస్మీన్ 452, టి.సౌమ్య 450, మహ్మద్ ఉజైర్ 453, సిహెచ్.శ్రీజ 440, అంజుమ్ 432, నిత్యశ్రీ 430, శోభిత 417 మార్కుల సాధించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు, తల్లిదండ్రులు, అధ్యాపకులకు కళాశాల డైరెక్టర్లు కాసర్ల వెంకట్‌రెడ్డి, చల్లా వెంకరమణ, కొమ్మిడి రఘుపాల్‌రెడ్డి, పుట్ట వెంకటరమణారెడ్డి అభినందనలు తెలిపారు.

ముగిసిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు

త్రిపురారం, జూన్ 6: మండలంలోని అంజనపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని పాల్తీతండా లో ఐదు రోజులుగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారం రాత్రి ముగిశాయి. విజేతలకు బహుమతులు అందచేశారు. మొదటి బహుమతి పాల్తీతండా, రెండో బహుమతి చెన్నాయిపాలెం, మూడో బహుమతి గణేశ్‌పాడులకు అందించారు. ముఖ్య అతిథిగా నిడమనూరు మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ మర్ల చంద్రారెడ్డి హాజరై మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసాన్ని కలిగిస్తాయని, స్నేహభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు.

కార్యక్రమంలో ఉమ్మడి నారాయణమ్మ, బుర్రి వెంకయ్య, కొడాల గోపాల్, మడుపు ఏడుకొండలు, డేగావత్ గణేశ్, బాబు, దత్తు, అంజి, సునీల్ పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులు పరిశీలన

ఉపాధి హామీ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ సరోజ, ఎంపీపీ బిక్కునాయక్

చందంపేట(నేరేడుగొమ్ము), జూన్ 6 : నేరేడుగొమ్ము మండల కేంద్రంలోని బృహత్ పల్లె ప్రకృతి వనంలో నిర్వహిస్తున్నపనులను ఎంపీపీ వాంకునావత్ బిక్కునాయక్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లె ప్రకృతి వనంలో పిచ్చి మొక్కలను తొలగించి చెట్ల ఎదుగుదలకు తగిన పనులు చేపట్టాలని, రోడ్ల వెంట పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. ఉపాధి సిబ్బంది ఎప్పటికప్పుడు ఉపాధి పనులను పర్యవేక్షించాలని అన్నారు. ఆయన వెంట ఎంపీడీఓ సరోజ, టెక్నికల్ అసిస్టెంట్ పద్మ తదితరులున్నారు.

విద్యుదాఘాతంతో బర్రె మృతి

నాంపల్లి, జూన్ 6 : మండల పరిధిలోని పెద్దపురం గ్రామానికి చెందిన కడారి యాదయ్య కు చెందిన బర్రె గురువారం విద్యుదాఘాతంతో మృతి చెందింది. గాలి దుమారానికి విద్యుత్ వైర్లు తెగి పడిపోగా తీగలు బర్రె కాళ్లకు తగిలి అక్కడిక్కడే మృతి చెందింది. బర్రె మృతి చెందిన రైతు కుంటుంబాన్ని ప్రభుత్వం అందుకోవాలని బీఆర్ఎస్ నాయకులు జేర్లేల సైదులు కోరారు.

హజారిగూడెం శివాలయంలో అన్నదానం

హాలియా, జూన్ 6 : హాజారిగూడెంలో భ్రమరాంబసమేత మల్లికార్జున స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా బుసిరెడ్డి పాండురంగారెడ్డి సౌజన్యంతో ఆలయ కమిటీ సభ్యులు 2వేల మంది భక్తులకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ జానపాటి బుగ్గయ్య, కమిటీ సభ్యులు కృష్ణమూర్తి,కుంటిగొర్ల శ్రీనివాస్, కుంటిగోర్ల పాపాయ్య, సంద్రాల వెంకటేశ్వర్లు, జానపాటి వెంకటేశ్, భాస్కర్ తదితరులున్నారు.

జాతీయ స్థాయిలో ర్యాంక్ సాధించడం అభినందనీయం

సిరివెన్నెల సాయి, తల్లిదండ్రులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మిర్యాలగూడ, జూన్ 6: నీట్ ఫలితాల్లో పట్టణానికి చెందిన భూక్యా సిరివెన్నెల సాయి గిరిజన కేటగిరిలో ఆల్ ఇండియా 18వ ర్యాంకు సాధించడం అభినందనీయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆయన బంజారా ఉద్యోగుల సంఘం నాయకులతో కలిసి ర్యాంకు సాధించిన సిరివెన్నెల సాయి ఇంటికి వెళ్లి విద్యార్థినిని, తల్లిదండ్రులకు శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిరివెన్నెల సాయి ఉన్నత విద్యను అభ్యసించి మంచి డాక్టర్‌గా స్థిరపడి పేద ప్రజలకు సేవలు చేయాలని సూచించారు. అనంతరం సిరివెన్నెలకు స్టైతస్కోప్‌ను బహుమతిగా అందించారు. కార్యక్రమంలో బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోతు దశరథనాయక్, మక్లా నాయక్, శంకర్‌నాయక్, వెంకన్ననాయక్, నూకల వేణుగోపాల్‌రెడ్డి, రవినాయక్, ముదిరెడ్డి నర్సిరెడ్డి, నాగునాయక్, సిద్దు నాయక్, శ్రీనునాయక్ పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డి పరామర్శ

నార్కట్‌పల్లి జూన్ 6 : మండలంలోని షాపల్లి గ్రామ మాజీ సర్పంచ్ సిద్దగోని స్వామి గౌడ్ తల్లి లింగమమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. జడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గురువారం వేర్వేరుగా మృత దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి మనోధైర్యం కల్పించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రేగట్టె మల్లికార్జున్ రెడ్డి, ఎంపీటీసీ పుల్లెంల ముత్తయ్య, మాజీ సర్పంచ్ ఈద మాధవీనర్సింహ, కర్నాటి ఉపేందర్, వెంకన్నపాల్గొన్నారు.

ఆర్థిక సాయం

త్రిపురారం, జూన్ 6: మండల కేంద్రానికి చెందిన సుంకరబోయిన సోమయ్య బుధవారం రాత్రి అకాల మరణం చెందడంతో గురువారం బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి సోమయ్య మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సోమయ్య కుటుంబానికి చేరొక రూ.5వేల చొప్పున మొత్తం రూ.10వేలు అందజేశారు. వారి వెంట ముడిమల్ల బుచ్చిరెడ్డి, భాస్కర్‌నాయక్, మజ్జిగపు శ్రీనివాస్‌రెడ్డి, చింతకాయల యాదయ్య, రావుల చంద్రమ్మ పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
తార్నాక శాఖ
చిరునామా: డి.నం. 12-13-1237, మౌలాలి రోడ్డు, తార్నాక సికింద్రాబాద్-500017. ఫోన్: నం. 040-23468638

సెక్షన్ 13(2) క్రింద డిమాండ్ నోటీసు

Ref: 05781/REC/02/2024-25 తేదీ: 27-05-2024 ప్రదేశం: తార్నాక

వీరికి: 1 (ఎ) M/s. ఆర్కిడ్ ఇన్‌ఫ్రాటెక్, ఇ.నం. 1-3-61, ఫ్లాట్ నం. S4, 2వ అంతస్తు, వెంకటాద్రి ఎన్‌క్లేవ్, స్ట్రీట్ నం.6, హబ్సిగూడ, తెలంగాణ-500007. 1(బి) శ్రీ భగవంత్ రెడ్డి, ఇ.నం. 1-3/13/G2, వినూత్న క్రెస్ట్, విక్రంపురి కాలనీ, స్ట్రీట్ నం. 4, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 1(సి) శ్రీ మెట్టు మోహన్ రెడ్డి, ఇ.నం. 1-63/1, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508120. 1(డి) శ్రీ పన్నాల ప్రతాప్ రెడ్డి, ఇ.నం. 2-53, అవుషాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-501301. 1(ఇ) శ్రీ మెట్టు దిలీప్ రెడ్డి, ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 1(ఎఫ్) శ్రీమతి మెట్టు ఇందిర, ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి, భువనగిరి, తెలంగాణ-508126. 2(ఎ) శ్రీ భగవంత్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-3/13/G2, వినూత్న క్రెస్ట్, విక్రంపురి కాలనీ, స్ట్రీట్ నం. 4, హబ్సిగూడ, హైదరాబాద్-500007. 2(బి) శ్రీ మెట్టు మోహన్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-63/1, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 2(సి) శ్రీ పన్నాల ప్రతాప్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 2-53, అవుషాపూర్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, తెలంగాణ-501301. 2(డి) శ్రీ మెట్టు దిలీప్ రెడ్డి (హామీదారు), ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126. 2(ఇ) శ్రీ మెట్టు ఇందిర (హామీదారు), ఇ.నం. 1-63, నెమర గోముల, బాగ్‌దయర, జమీల్‌పేట్, యాదాద్రి-భువనగిరి, తెలంగాణ-508126.
సర్/మేడమ్,
సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(3)తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద నోటీస్.
ఇందులో చిరునామాదారు నం.1 అయిన మీరు మా తార్నాక శాఖ నుండి దిగువ రుణసదుపాయాలను వినియోగించుకున్నారు మరియు బకాయిలు/వాయిదా/వడ్డీ చెల్లించుటలో విఫలమైనందున ఖాతాలు సంతృప్తికరంగా నిర్వహించనందున, ఇన్‌కం రికగ్నిషన్ అండ్ ప్రుడెన్షియల్ అకౌంటింగ్ షరతుల ప్రకారం ఆర్‌బిఐ మార్గదర్శకాలను అనుసరించి, మీ ఖాతా/లు 25-05-2024 నాటికి నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడినది/వి. మీ ఖాతా/లలో 27-05-2024 నాటి మొత్తం రూ. 2,35,10,145.07 (రెండు కోట్ల ముప్పై ఐదు లక్షల పది వేల నూట నలభై ఐదు రూపాయలు ఏడు పైసలు మాత్రమే)లు బకాయిగా ఉన్నది. పైన పేర్కొన్న ఖాతా/లకు సంబంధించి నం.1 అయిన మీరు బ్యాంక్‌కు చెల్లించాల్సిన మొత్తం బకాయి వివరాలు దిగువ తెలుపబడినవి.

| సదుపాయం రకం | NPA తేది అనగా 25-05-2024 నాటికి బకాయి మొత్తం | 27-05-2024 వరకు వర్తించని వడ్డీ | అపరాధ వడ్డీ (బారు వడ్డీ) | బ్యాంక్‌కు చెల్లించాల్సిన వ్యయం/ చార్జీలు | మొత్తం బకాయిల